

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

బుధవారం 3 సెప్టెంబర్ 2025 8 పేజీలు




### నీట మునిగిన పంటలను పరిశీలించిన

# మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి

- రైతులు ధైర్యంగా ఉండాలి
- అధికారుల సేవలు అభినందనీయం
- మాజీమంత్రి బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి

**సూర్య బోధన్ రూరల్**

రైతులు అధైర్య పడవద్దని అన్ని విధాల ఆదుకుంటామని మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి భరోసా ఇచ్చారు. మంగళవారం ఎమ్మెల్యే జిల్లా వ్యవసాయ అధికారులు పలు శాఖల అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, నాయకులతో కలిసి సాలుర మండలంలోని ఖాజాపూర్, హున్సా,మందర్న గ్రామాలలో ముంపుకు గురైన పంటలను మరియు కూలిన ఇండ్లను,రోడ్లను పరిశీలించారు. వరద ముంపుకు (మిగతా 2లో)



### ప్రశాంత వాతావరణంలో

# గణేష్ నిమజ్జనోత్సవానికి ఏర్పాట్లు

- శోభాయాత్ర మార్గాన్ని పరిశీలించిన కలెక్టర్, సీపీ
- అపశృతులకు తావులేకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశం

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ గణేష్ నిమజ్జనోత్సవం జరుపుకోవాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. పోలీస్ కమిషనర్ పి. సాయిచైతన్య, ఇతర అధికారులతో కలిసి ప్రత్యేక బస్సులో కలెక్టర్ మంగళవారం వినాయక శోభాయాత్ర కొనసాగే మార్గాలను పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని దుబ్బ ప్రాంతం నుండి శోభాయాత్ర ప్రారంభం కానుండగా, భారీ విగ్రహాలను నిమజ్జనం చేసే యంచ శివారులోని గోదావరి బ్రిడ్జి వరకు గల (మిగతా 2లో)



### దర్పల్లి మండలంలో

# కత్తెర పోట్లు కలకలం..

- ఒకే సారి నలుగురిని పొడిచిన నిందుతుడు
- చికిత్స నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలింపు

**సూర్య మోపాల్**

నిజామాబాద్ జిల్లా దర్పల్లి మండల కేంద్రంలో కత్తెర పోట్లు కలకలం రేపాయి. ఎన్టీఆర్ కాలానికి చెందిన వడ్ల దాస్ అనే వ్యక్తి కాలనిలో నలుగురిని దర్జీ కత్తెరతో పొడిచాడు.



మొదటగా కాలనిలో గల మచ్చ లక్ష్మిని కత్తెరతో పొడవగా ఆమె కూతురు గౌతమి అడ్డు వెళ్లగా ఆమెను కూడ పొడిచాడు. అక్కడ గొడవ జరుగుతుందని గమనించి పక్కింటి వారు వెళ్లగా వారితో శెట్పల్లి నాగరాజు, అతని భార్య శోభను కూడ కత్తెరతో పొడిచి అక్కడి నుండి కాలనిలో(మిగతా 2లో)





### అంతరాష్ట్ర దొంగల ముఠా

# సభ్యుడి అరెస్ట్

- రిమాండ్‌కు తరలింపు
- నేరానికి వాడిన కారు స్వాధీనం
- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలోని మర్కల్ గ్రామానికి చెందిన గుండ్రెడ్డి గంగాధర్ తన అత్తగారు పని నిమిత్తం హైదరాబాద్ వెళ్ళగా, ప్రతిరోజూ తన భార్య అత్తగారి ఇల్లును పరిశీలించేది. తేదీ జూలై 19 నఉదయం వెళ్లి చూసే సరికి గేటు, ఇంటి తాళాలు పగలగొట్టి, బీరువా విరగగొట్టి అందులోని రెండు తులాల బంగారు చైన్, రూ.25,000 నగదు దొంగిలించబడినట్లు ఫిర్యాదుదారు పిటిషన్ ఇచ్చారు. ఆదేవిధముగా (మిగతా 2లో)

### మహనీయుడు

# వై ఎస్ రాజశేఖర్ రెడ్డి

- ఘనంగా వై ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి
- నివాళులర్పించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతి సందర్భంగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి ఆ మహానేతకు ఘనంగా నివాళులర్పించారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి (మిగతా 2లో)



# నీట మునిగిన పంటలను పరిశీలించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే

**(మొదటి పేజీ తరువాయి)**

గురై నష్టం వాటిల్లిన పంట వివరాలను గంటల వ్యవధిలోనే వ్యవసాయ అధికారులు ప్రాథమిక అంచనాలు వేయడం అభినందనీయమని అధికారులను ఎమ్మెల్యే ప్రశంసించారు.పంట నష్టం వివరాలు పూర్తిస్థాయిలో ప్రాథమిక అంచనాలు వేసి నివేదికలను ప్రభుత్వానికి సమర్పించినట్లు జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ ఎమ్మెల్యేకు వివరించారు.అదేవిధంగా విద్యుత్ సమస్యలు ఏ విధంగా ఉన్నాయె విద్యుత్ శాఖ ఏడి ముక్తార్ ను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు.మండల వ్యాప్తంగా గ్రామాలతో పాటు వ్యవసాయ క్షేత్రాలలో ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు రెండు మూడు రోజుల పాటు వరద నీటిలో ఉండటం వలన కొద్దిపాటిగా ధ్వంసం అయినట్లు ఎమ్మెల్యేకు తెలిపారు.వ్యవసాయ క్షేత్రాలతో పాటు ముంపు గ్రామాలలో విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.ప్రజలు,రైతులకు తలెత్తిన సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే పరిష్కరించాలని సూచించారు.మందర్న నుంచి సుంకిని గ్రామానికి వెళ్లే రోడ్డు మరమ్మతులను తక్షణమే చేపట్టాలని అధికారులను కొరారు.గ్రామాలలో నీటి సమస్య లేకుండా పరిశుభ్రత పై ప్రత్యేక చొరవ తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాని,జిల్లా గ్రంథాలయాల సంస్థల చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి,పిసిసి డెలిగేట్ గంగా శంకర్,బోధన్ ఏఎంసీ చైర్మన్ చీల శంకర్,వైస్ చైర్మన్ వసంత్ రెడ్డి,ఉమ్మడి మండలాల అధ్యక్షులు నాగేశ్వరరావు,మందర్న రవి,పిఎసిఎస్ చైర్మన్ అల్లె జనార్ధన్,సీనియర్ నాయకులు ఇల్తెపు శంకర్,అల్లె రమేష్,సంజీవరెడ్డి,దాము,ఖజాపూర్ అశోక్,తహసిల్దార్ శశిభూషణ్,ఎంపీడీవో శ్రీనివాస్,మండల వ్యవసాయ అధికారి .శ్వేత,నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు,రైతులు తదితరులు ఉన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనోత్సవానికి ఏర్పాట్లు

**(మొదటి పేజీ తరువాయి)**

మార్గాన్ని కలెక్టర్, సీ.పీ నిశితంగా పరిశీలన జరిపారు. అక్కడక్కడా చెడిపోయి ఉన్న రోడ్డును యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయించాలని పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. శోభాయాత్రకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా రోడ్లకు ఇరువైపులా అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని, తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను పైకి భిగించాలని సూచించారు. జానకంపేట్ రైల్వే క్రాసింగ్ మీదుగా ఎనిమిది అడుగులకు పైబడి ఎత్తు కలిగిన విగ్రహాలను తరలించే వీలు లేకపోవడంతో ప్రత్యామ్నాయ మార్గంగా నందిపేట మండలంలోని ఉమ్మెడ గోదావరి బ్రిడ్జి వద్ద భారీ విగ్రహాలను నిమజ్జనం చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఉమ్మెడ మార్గాన్ని, బ్రిడ్జి వద్ద గోదావరి ప్రవాహాన్ని పరిశీలించారు. యంచ గోదావరి బ్రిడ్జి తో పాటు, ఉమ్మెడ వద్ద భారీ విగ్రహాల నిమజ్జనం కోసం సరిపడా క్రేన్లను అందుబాటులో ఉంచాలని, తగిన లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని, జనరేటర్, అంబులెన్సు, మెడికల్ క్యాంపు లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిమజ్జనోత్సవంలో ఏ చిన్న అపశ్రుతి జరగకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. కాగా, నిజామాబాద్ నగరంలో శోభాయాత్ర కొనసాగే దుబ్బా ప్రాంతం నుండి వినాయక బావి వరకు గల ప్రాంతాలను సైతం కలెక్టర్, సీ.పీలు సందర్శించారు. వినాయక బావి వద్ద అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, సార్వజనిక్ గణేష్ మండలి ప్రతినిధులతో కలిసి నిమ్మజన ఏర్పాట్ల విషయమై కలెక్టర్, సీ.పీ సమాలోచనలు జరిపారు. వినాయక నిమజ్జన శోభాయాత్రకు అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ శోభాయాత్ర నిర్వహించుకోవాలని సూచించారు. ప్రధానంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా, నీటిలో మునిగి గల్లంతు కావడం, రోడ్డు ప్రమాదాలకు గురి కావడం వంటి ఘటనలు ఎక్కువగా జరిగేందుకు ఆస్కారం ఉన్నందున అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. పోలీస్, ఫైర్, ఆర్ అండ్ బీ, ట్రాన్స్కో, పంచాయతీరాజ్, ఫిషరీస్, రెవెన్యూ తదితర శాఖలన్నీ సమన్వయంతో పని చేస్తున్నాయని తెలిపారు. జానకంపేట్ రైల్వే క్రాసింగ్ వద్ద హై వోల్టేజ్ విద్యుత్ లైన్ ఉన్నందున ఎనిమిది అడుగుల కంటే ఎక్కువ ఎత్తు కలిగిన భారీ విగ్రహాలను ప్రత్యామ్నాయ మార్గం ద్వారా నిమజ్జనానికి ఉమ్మెడ గోదావరికి తరలించాలని సూచించారు. ఈ మేరకు ఉమ్మెడ వద్ద కూడా నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. పోలీసు తో సమన్వయం చేసుకుని, వారి సూచనలు పాటిస్తూ, నిర్దేశించిన మార్గం మీదుగా శోభాయాత్ర జరపాలని గణేష్ మండపాల నిర్వాహకులను కలెక్టర్ కోరారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ అంకిత్, కిరణ్ కుమార్, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వియా, భైంసా డివిజన్ సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, అదనపు డీసీపీ బస్వారెడ్డి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఏసీపీలు రాజా వెంకట్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, మస్తాన్ రావు, మున్సిపల్, ఆర్ అండ్ బీ, అగ్నిమాపక, ఫిషరీస్, పంచాయతీరాజ్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు ఉన్నారు.

## మహనీయుడు వై ఎస్ రాజశేఖర్ రెడ్డి

**(మొదటి పేజీ తరువాయి)**

భూపతి రెడ్డి మాట్లాడుతూ పార్టీలకు కులాలకు మతాలకు అతీతంగా జనహృదయాలు నిలిచిపోయిన మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంచి ముఖ్యమంత్రి పేరు తెచ్చుకు న్నాడని, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ఆరోగ్యశ్రీ, ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇండ్లు, రుణమాఫీ వంటి పథకాలను ఆయన ప్రవేశపెట్టారని అన్నారు. ఆయన 2004 నుండి 2009 వరకు ముఖ్యమ ంత్రిగా ఉన్నప్పుడు ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే ఇటువంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని అన్నారు. అలాగే స్వర్గీయ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నిజామాబాద్ జిల్లాకు మెడికల్ కాలేజ్, తెలంగాణ యూనివర్సిటీ, బాసర వద్ద ఐఐఐటి, విద్య,ఇరిగేషన్ వంటి అభివృద్ధి కార్యక్రమాలు వచ్చాయని అన్నారు. అట్లాగే నిజామాబాద్ జిల్లాకు నిజాం సాగర్ నుండి గుత్ప, అలీసాగర్ ఎత్తిపోతల పథకం ద్వారా నీళ్లు వచ్చాయని గుర్తు చేశారు. 90 వేల ఎకరాల పంట భూములకు నీరును తీసుకొచ్చిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డిది అని అన్నారు. మన నిజామాబాద్ జిల్లాకు ఎంతో కృషి చేశారని అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వం ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని అన్నారు, మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరోగ్యశ్రీ వంటి సంక్షేమ పథకాలకు పెద్దపీట వేసినది అన్నారు. రైతుల ప్రభుత్వం రైతులను రాజులు చేసే ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని, పంట రుణమాఫీ, రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలు అమలు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డిలికెట్ శేఖర్ గౌడ్, ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి,డీసీసీ డెలికెట్ ధర్మగౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అమృతపూర్ గంగాధర్, నిజాంబాద్ రూరల్ యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్, ఏఎంసీ డైరెక్టర్లు నరేందర్, రాజలింగం, గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రన్న, వాసు బాబు, రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదేశాలతో అంతర్ రాష్ట్ర రోడ్డు మరమ్మత్తులు

**సూర్య రెంజల్**

ఇటీవల కురిసిన నాలుగు ఐదు రోజుల వర్షాలకు త్రివేణి సంగమ గోదావరి ఉధృతంగా ప్రవహించడంతో అంతర్ రాష్ట్ర రోడ్డు ధ్వంసమైన సంఘటన విధితమే. బోధన్ శాసనసభ్యులు మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి సోమవారం రెంజల్ మండల పర్యటనలు భాగంగా కందకుర్తి గోదావరి నది ఉధృతిని పరిశీలించారు. అందులో భాగంగా అంతర్ రాష్ట్ర రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో, స్థానిక మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్ తెలపడంతో స్పందించి, ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఇరు రాష్ట్రాల మధ్య రాకపోకలను కొనసాగించేందుకు రోడ్డు మరమ్మత్తులను చేపట్టారు. నాలుగైదు రోజులు రెండు రాష్ట్రాల మధ్య రాకపోకలు లేకపోవడంతో ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురయ్యారు. రోడ్డు మరమ్మత్తులు ప్రారంభం కావడంతో ప్రయాణికుల ప్రయాణం కొనసాగింది.



## అంతరాష్ట్ర దొంగల ముఠా సభ్యుడి అరెస్ట్

**(మొదటి పేజీ తరువాయి)**




అదే గ్రామానికి చెందిన గుర్రపు మహేష్ తన పాత ఇంటిలో కిరాణా షాపు నడుపుకుంటూ జీవనం సాగిస్తుండగా, న షాపు మూసి ఇంటికి వెళ్లి, జూలై 19 న ఉదయం వచ్చి చూసేసరికి షాపు తాళం పగలగొట్టి, కౌంటర్ నుండి రూ.12,000 నగదు రెండో గదిలోని బీరువా నుండి రెండు తులాల పుస్తెలతాడు, మూడు జతల వెండి పట్టగొలుసులు దొంగిలించబడినట్లు మరో ఫిర్యాదు కూడా వచ్చింది. ఈ సంఘటనలపై సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, ఆదేశాల మేరకు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి కేమరాల ద్వారా అనుమానిత వ్యక్తుల కదలికలను పరిశీలించి నారు. ఈ క్రమంలో నేడు తేదీ సెప్టెంబర్02 న నమ్మదగిన సమాచారం మేరకు కల్వరాల స్టేజ్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా పోలీసులు అనుమానాస్పదంగా గమనించి ఒక వ్యక్తి తన కారును వెనక్కి తిప్పుకొని పారిపోవడానికి ప్రయత్నించాడు. కానీ పోలీసులు వెంబడించి పట్టుకొని విచారించగా అతని పేరు సికిందర్ సొన్లాల్ దర్బార్ సొన్లాల్, తేదీ జూలై 18 నాడు రాత్రి 9 మంది వ్యక్తులు కలిసి ఒక ముఠాగా ఏర్పడి కామారెడ్డి జిల్లా పరిధిలో దొంగతనాలకు పాల్పడినారని తిరిగి మరలా దొంగతనాలు చేయడానికి అనుకూలముగా ఉండే స్తలములను రెక్కి చేయడానికి రాగా మన పోలీసువారు పట్టుకున్నారు. విచారణలో తెలిసింది, సికిందర్ సొన్లాల్ దర్బార్ అతని స్నేహితులు సంజు, విశాల్, అభిషేక్, ఫ్యూస్, అనిల్, ఉమేశ్ భాయ్, గోవింద భాయ్ లతో కలిసి ఒక (9) మంది సభ్యుల ఒక ముఠాగా ఏర్పడి దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలిపాడు. రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన కారు ను కొనుగోలు ఇట్టి దొంగతనాలకు ఉపయోగిస్తున్నట్లు తెలిపాడు. ఎవరైనా వీరు నేరాలు చేయు సమయములో అడ్డుపడినట్లయితే కత్తులు, రాడ్లు చూపిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి అవసరమయితే వారి ప్రాణాలకు హాని చేసి దొంగతనాలు చేస్తున్నట్లు ఒప్పుకున్నారు. సికిందర్ సోన్లాల్ దర్బార్ (38)నిందితుడు మధ్యప్రదేశ్ కు చెందిన నిముచి జిల్లా మనసా తాలూకా బరాడియా గ్రామం డ్రైవింగ్ చేస్తూ జీవనం సాగించేవాడని, మధ్యప్రదేశ్ రాష్ట్రం. మిగిలిన దొంగలను కూడా అతి త్వరలో పట్టుకుంటామని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు.నిందుతుని వద్ద నుండి నిందితుడు వాడిన %=జుణవీ×% స్మార్ట్‌ఫోన్ ఎర్టిగా కారు, కత్తి టార్చ్ లైట్ . కట్టింగ్ ప్లేయర్ ?2,600/- నగదు స్వాధీనం ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సదాశివ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. సంతోష్ కుమార్, ఎస్సైలు పుష్పరాజ్, సిసిఎస్ ఉస్మాన్, ఐటీ కోర్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, సిసిఎస్ కానిస్టేబులు శ్రీనివాసు, లక్ష్మీకాంత్, మైసయ్య, శ్రావణ్ మరియు సదాశివ నగర్ క్రైమ్ పార్టీకి చెందిన రవిని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అభినందించారు.

## దర్పల్లి మండలంలో కత్తెర పోట్ల కలకలం.

**(మొదటి పేజీ తరువాయి)**

కిరాణా షాప్ నిర్వహిస్తున్న శెట్పల్లి బోజేశ్వర్ అనే వ్యక్తి షాప్ దెగ్గరికి వెళ్లి అతన్ని కూడ కత్తెరతో పొడవడం జరిగింది. గాయపడ్డ నలుగురిని నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించడం జరిగిందని, ఎవరికి ప్రాణపాయం లేదని, సంఘటనకు చెందిన పూర్తి వివరాలు తెలియాలసి ఉందని, ప్రస్తుతం విచారణ జరుగుతుందని పూర్తి వివరాలు తరువాత వెల్లడిస్తామని స్టానిక పోలీసులు తెలిపారు.

## నిజాంసాగర్ ప్రాజెక్టు గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల

**సూర్య నిజాంసాగర్**

నిజాంసాగర్ ప్రాజెక్టు 14 వరద గేట్ల ద్వారా నీటి విడుదల కొనసాగుతోంది. మంగళవారం సాయంత్రానికి ప్రాజెక్టులోకి 85 వేల క్యూసెక్కుల వరద నీరు ఇన్ ఫ్లో వస్తుండగా 71 వేల 6 వందల క్యూసెక్కుల నీటిని వరద గేట్ల ద్వారా మంజీరా లోకి విడుదల చేస్తున్నట్లు ప్రాజెక్టు ఏఈఈ సాకేత్ తెలిపారు. నిజాంసాగర్ ప్రాజెక్టు నీటిమట్ట సామర్థ్యం 1405 అడుగులకు గాను 1401.65 అడుగుల నీరు నిలువ ఉందని, టీఎంసీలలో 17.80 టీఎంసీలకు గాను 13.24 టీఎంసీల నీరు ప్రాజెక్టులో నిలువ ఉన్నట్లు ఆయన తెలిపారు. ప్రాజెక్టు ఎగువ పరివాహక ప్రాంతంలో నుండి ఇన్ ఫ్లో వస్తూ ఉండడంతో నీటిని ప్రాజెక్టు దిగువ పరివాహక%ఎ% ప్రాంతంలోకి విడుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు. దిగువ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన ప్రజలకు సూచించారు.

# కేసీఆర్‌పై సీబీఐ దర్యాప్తును ఖండించిన బీఆర్ఎస్

## - అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా

**సూర్య బాన్సువాడ రూరల్**



తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై సీబీఐ దర్యాప్తు ఖండిస్తూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మంగళవారం బాన్స్‌వాడ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ ఆధ్వర్యంలో ధర్నాని ర్వహించారు. డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థ పాలనతో పాటు కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు చేస్తోందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు 3 బ్యారేజులు,15 రిజర్వాయర్లు, 21 పంప్‌హౌస్‌లు, 203 కిలోమీటర్ల సొరంగాలు, 1531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్స్‌తో పాటు 141 టీఎంసీల నీటిని నిల్వ చేసే అతి పెద్ద ప్రాజెక్టు.అందులో ఒక్క మేడిగడ్డలోని మూడు పిల్లర్లు కుంగితే మొత్తం ప్రాజెక్టును అవినీతి పేరుతో తక్కువ చేయడం కాంగ్రెస్ పాలకుల దురుద్దేశం అని జుబేర్ మండిపడ్డారు.మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు, రైతు బంధు, రైతు భీమా, 24 గంటల ఉచిత కరెంటు అందించిన కేసీఆర్‌పై సీబీఐ కేసు పెట్టడం అన్యాయం అని ఆయన వ్యాఖ్యానించారు. మేడిగడ్డ రిపేర్ల కోసం సుమారు 150 నుండి 200 కోట్లు ఖర్చు అవుతుంది, అది కూడా కాంట్రాక్టర్ కంపెనీ భరించాల్సి ఉంది. అయినా ప్రభుత్వం ఎందుకు పనులు ప్రారంభించ డంలేదని ప్రశ్నించారు.అసెంబ్లీలో బిఆర్ఎస్ నాయకులు అడిగిన ప్రశ్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పలేక సీబీఐకి అప్పగించ డం వెనుక కుట్రలున్నాయని ఆరోపించారు. చంద్రబాబు ప్రీతికోసం గోదావరి జలాలను ఆంధ్రప్రదేశ్‌కు తరలించే ప్రయత్నం జరుగుతోందన్నారు. రైతులకు వెంటనే యూరియా అందించకపోతే రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామన్నారు.కార్యక్రమంలో మాజీ రైతు బంధు జిల్లా అధ్యక్షులు అంజిరెడ్డి, ఎర్రవట్టి సాయిబాబా, గణేష్,గాండ్లకృష్ణ, మహేష్,యాదవ్, శివ,సూరి,మొగులయ్య, అనిల్, వసంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టం అద్భుతం

## - శ్రావణి దేవేందర్ రెడ్డి

**సూర్య బాన్సువాడ రూరల్**



భూభారతి చట్టం చాలా అద్భుత మైన ది అని బాన్సువాడ మండలం బోర్లం మాజీ ఎంపిటిసి సభ్యురాలు శ్రావణి దేవేందర్ రెడ్డి అభిప్రాయ పడ్డారు. బాన్సువాడ సబ్ కలెక్టర్ డాక్టర్ కొప్పిశెట్టి కిరణ్మయి (ఐఏ ఎస్) చేతులమీదుగా మంగళవారం ఆమె రిజిస్ట్రేషన్ ధ్రువపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భం గా శ్రావణి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం లో ధరణి వెబ్‌సైట్ ద్వారా అనేక అక్రమాలు జరిగాయ ని,ఫలితంగా భూ వివాదాలు పెరిగాయని పేర్కొన్నా రు. సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన భూభారతి చట్టం చరిత్రలో నిలిచి పోయే విధంగా లోపాలను తొలగించి ప్రజలకు సులభంగా అందు బాటులోకి తీసుకొచ్చా రన్నారు.గత ప్రభుత్వ కాలంలో ఆరు సంవత్సరాలు గా పెండింగ్‌లో ఉన్న తమ అత్తమ్మ విజయమ్మకు వారసత్వంగా వచ్చిన భూమి రిజిస్ట్రేషన్‌ను భూ భారతి చట్టం ప్రక్రియ ద్వారా కేవలం 15 నిమిషాల్లో పూర్తిచేయగలిగామని తెలిపారు. చట్టాన్ని ప్రవేశపెట్టి న సీఎం రేవంత్ రెడ్డి,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలకు కృతజ్ఞ తలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకు లు పట్లోళ్ల దేవేందర్ రెడ్డి, విజయమ్మ, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కమ్మరినర్సింలు,బోర్లం మాజీ మసీదు కార్యదర్శి సయ్యద్ పాల్గొన్నారు.

# దేశ ప్రజలు ప్రధాని మోడీకి రుణపడి ఉంటారు

**సూర్య- బిక్కనూర్**




దేశ ప్రజలు ప్రధాని నరేంద్ర మోడీకి రుణ పడి ఉంటారని, మండ లంలోని రామేశ్వర్ పల్లి బిజెపి పార్టీ అధ్యక్షుడు విలాస్ రెడ్డి చెప్పారు. మంగళవారం స్థానిక రేషన్ దుకాణంలో ఉచిత రేషన్ బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సమయం నుండి ప్రతి ఒక్కరికి ఐదు కిలోల చొప్పున రేషన్ బియ్యాన్ని అందించడం గొప్ప విషయమని, ఇప్పటివరకు ఉచితంగా బియ్యాన్ని ఏ ప్రభుత్వం పంపిణీ చేయలేదని,దేశ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొ ని ప్రధాని మోడీ ఉచిత రేషన్ బియ్యం పంపిణీ నిరంతరంగా కొనసాగి స్తున్నారని ఆయనకు గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల ఉపాధ్యక్షుడు నాగర్తి నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పొన్నాల రంజిత్ కుమార్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు సందుగారి జైపాల్ రెడ్డి,జిల్లా కిసాన్ మోర్చా కోశాధికారి సందుగారి సుధాకర్ రెడ్డి,కార్యదర్శి బల్ల బాలింగం, మండల ఓబీసీ మోర్చా కార్యదర్శి కుడిక్యాల ఏక్ నాథ్, సీనియర్ నాయకులు తక్కల రాజిరెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా అబ్బోల్ల శ్రీకాంత్

**సూర్య రెంజల్**



నిజామాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా అబ్బోల్ల శ్రీకాంత్ ను నియామకం చేపట్టినట్లు జాతీయ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా ఇన్చార్జి మనుజైన్ ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ అధిష్టానం రెంజల్ మండలంలోని పేపర్ మిల్ గ్రామానికి చెందిన అబ్బోల్ల శ్రీకాంత్ ను నియమిస్తూ నుండి ఉత్తర్వులు రావడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...తన నియామకానికి కృషి చేసిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి కి,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్ కి,రాష్ట్ర సోషల్ మీడియా ఇన్చార్జి నరాల నిహార్ కి జిల్లా యూత్ కాంగ్రెస్ ఇంచార్జి వంగ లక్ష్మీకాంత్,రఘునాథ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే సంక్షేమ, అభివృద్ధి పనులను సోషల్ మీడియా ద్వారా ప్రచారం ప్రచారాన్ని మరింత చేయడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబించే ప్రజా వ్యతిరేక చర్యలు ఎండ గడుతాను అన్నారు. బోధన్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాల ను ప్రజల్లోకి తీసుకు వెళ్లడానికి తనతోపాటు నాయకుల, ప్రజాప్రతినిధులతో కలిసికట్టుగా వెళ్తామన్నారు.

# వైయస్సార్ ఆశయ సాధనకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుంది

**సూర్య- బిక్కనూర్**



మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధనకు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి లు చెప్పారు. మంగళవారం వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్సార్ హాయంలో ఏకకాలంలో రుణమాఫీ జరిగిందని, ఆయన బాటలోనే రాష్ట్రంలో రైతులకు సంబంధించిన రెండు లక్షల రుణమాఫీ జరిగిందని, ప్రతి ఒక్కరికి ఆరోగ్యశ్రీని 10 లక్షల వరకు పెంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమ్ రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు అందే దయాకర్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కుంట లింగారెడ్డి, సొసైటీ చైర్మన్ గంగాల భూమయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్, మాజీ వైస్ ఎంపీపీ లింబాద్రి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, పార్టీ సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, గాల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, నీల ఆంజనేయులు, తాటిపాముల విజయ్ కుమార్ గౌడ్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతు కుటుంబానికి ప్రమాద బీమా చెక్కు అందజేత

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రానికి చెందిన నీల ఇస్తారీ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, అతని కుటుంబానికి జనతా బీమా ద్వారా మంజూరైన రెండు లక్షల ప్రమాద బీమా చెక్కును మంగళవారం సొసైటీ చైర్మన్ గంగల భూమయ్య బాధిత కుటుం బానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముచ్చర్ల రాజి రెడ్డి, పాలకవర్గ సభ్యులు మహిపాల్ రెడ్డి,నర్సింలు,మద్దూరి నర్సింలు, సాయిలు, వెంకటి గౌడ్, సాజీద్, కార్యదర్శి రాజు, సిబ్బంది రవికిరణ్ పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి

**సూర్య- బిక్కనూర్**



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రతి గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, మండల వైద్యాధికారి హెమిమా చెప్పారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్య సిబ్బందికి, ఆశా కార్యకర్త లకు వైద్య శిబిరాల ఏర్పాటుపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# కుట్రపూరితంగానే కాళేశ్వరంపై సిబిఐ దర్యాప్తు

**సూర్య- బిక్కనూర్**



స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందాలని ఉద్దేశంతో కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఏకమై కాళేశ్వరంపై సిబిఐ దర్యాప్తు చేపడుతున్నట్లు ప్రకటించడం హేయమైన చర్య అని బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అత్తిలి శ్రీనివాస్ ఆరోపించారు. మంగళవారం పార్టీ పిలుపుమేరకు స్థానిక సినిమా టాకీస్ చౌరస్తా వద్ద పార్టీ నాయకులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అందే మహేందర్ రెడ్డి, తునికి వేణు, సాయిరెడ్డి, పోతిరెడ్డి, భూమి రెడ్డి, వెంకట్ రెడ్డి, పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు దేవర లక్ష్మి,అన్ని గ్రామాల పార్టీ సీనియర్ నాయకులు, అధ్యక్షులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# రామేశ్వర్ పల్లెలో అన్న ప్రసాద వితరణ

**సూర్య- బిక్కనూర్**



వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా మండలంలోని రామేశ్వర్ పల్లిలో మంగళ వారం స్థానిక రెడ్డి కళ్యాణ మండపంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తక్కల్ల నర్సారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వినాయకుడి దీవెనలతో విఘ్నాలు తొలగి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు తక్కల్ల బాపు రెడ్డి, నాగర్తి చంద్రారెడ్డి,రెడ్డిగారి నరేందర్ రెడ్డి, సందుగారి రవీందర్ రెడ్డి, పైళ్ళ శ్రీనివాసరెడ్డి గ్రామస్తులు వినాయక మండప నిర్వాకులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# డీజే యజమానులు పోలీసులకు సహకరించాలి

**సూర్య- బిక్కనూర్**




మండలంలోని డిజె సౌండ్ యజమానులు పోలీసులకు సహకరించాలని ఎస్సై ఆంజనేయులు సూచించారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిర్వహించే నిమజ్జనా కార్యక్రమానికి డీజే బాక్స్‌లను మండప నిర్వాహకులకు ఇవ్వవద్దని, రాష్ట్ర పోలీస్ శాఖ ఆదేశాల మేరకు డీజేలు నిషేధించడం జరిగిందని, ఎవరైనా పోలీస్ నిబంధనలకు విరుద్ధంగా మండప నిర్వాహకులకు డీజేలు ఇస్తే సీజ్ చేయడం జరుగుతుందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది డీజే యజమానులు పాల్గొన్నారు.

# నిమజ్జన ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్, సిపి..

**సూర్య- నవీపేట్**

జిల్లా కేంద్రం నుండి బస్సులో బయలుదేరి యంచ గోదావరి వంతెనకు చేరుకున్న కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, సిపి సాయి చైతన్య లు గణేష్ నిమజ్జన ఏర్పాట్లను మంగళవారం పరిశీలించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదాలను నివారించడానికి గజ ఈతగాళ్ళు, రెస్క్యూ టీం లను సిద్ధంగా ఉంచాలని అధికారులకు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం భద్రత ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల రాకపోకలు, నిమజ్జనానికి ఏర్పాటు చేసిన క్రేన్లను, లైటింగ్ మరియు వైద్య సదుపాయాలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గోదావరి నది వంతెన పై గణేష్ నిమజ్జనానికి చేస్తున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి



సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గణేష్ నిమజ్జనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం నిమజ్జనం సులభముగా జరుగుటకు భారికేడింగ్ ఏర్పాటు చేయాలని అవసరమైన క్రేన్ లను అందుబాటులో ఉంచాలని సూచించారు. నిమజ్జన సమయంలో భక్తుల రద్దీని నియంత్రిస్తూ, ప్రజల భద్రత వంటి అంశాలపై దృష్టి సారించాలని అధికారులకు తెలిపారు. విద్యుత్ అంతరాయం తలెత్తకుండా జనరేటర్ లను ఏర్పాటు చేయాలన్నారు. గణేష్ నిమజ్జనం చేసేందుకు అవసరమైన రూట్ మ్యాప్ ను సిద్ధం చేసుకోవాలని నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మత్తుల పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. వాహ నాల రాకపోకలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా ప్రశాంతంగా నిమగ్నం జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అంకిత్, ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, ఆర్డీవో రాజేంద్ర కుమార్, సీఐ శ్రీనివాస్, తాహసిల్దార్ వెంకటరమణ, ఎస్సైలు యాదగిరి గౌడ్, తిరుపతి, ఎంపీడీవో నాగనాథ్, ఎంపీఓ రామకృష్ణ ఆర్ఐ నరేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## నసురుల్లాబాద్‌లో బిఆర్ఎస్ ధర్నా

**సూర్య నసురుల్లాబాద్**



కాళేశ్వరం ప్రాజెక్టు కమిషన్ నివేదికపై సీబీఐ విచారణ జరపాలని ప్రభుత్వ నిర్ణయం వెనక్కి తీసుకోవాలని, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మంగళవారం మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద బిఆర్ఎస్ పార్టీ నాయకు లు, కార్యకర్తలు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి మానుకోవాలని, కాళేశ్వరం అంశం పై సీబీఐ విచారణ కేసు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. 14 సంవత్సరాలు పోరాడిన మహానాయకుడు,10 సంవత్సరాలు రాష్ట్రానికి ఆదర్శప్రాయమైన పరిపాలన అందించిన మాజీ సీఎం కేసీఆర్‌పై కుట్రపూ రితంగా విచారణలుపెట్టడం అన్యాయ మని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలు,13 గ్యారెంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌పై సీబీఐ కేసు కొనసాగితే రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి, మంత్రులు ,ఎమ్మెల్యేల కార్యక్రమా లను అడుగడుగునా అడ్డుకుంటామని హెచ్చరించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని నాయకులుపేర్కొన్నారు.కార్యక్రమంలో మండల నాయకులు జి. నర్సింలు గౌడ్, టేకుర్ల సాయిలు, వెంకట్ సార్, గంపల శంకర్, అల్లం రాములు, గంగాధర్, లక్ష్మణ్, కనుకుట్ల శీను, రాజు, అంబర్ సింగ్, సాయి, భూమయ్య, సాయిలు, రమేష్, కుమార్, బద్రి, దత్తు, పోచయ్య, శేఖర్, అక్తర్, గంగారం, షఫీ తదితరులు పాల్గొన్నారు.

## శివ సాయి పార్క్ గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణంలో గల విద్యాన గర్ కాలనీలోని విద్యానగర్ ఏడవ వార్షికోత్సవం సందర్భంగా భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మంగళ వారం రోజున గణపతి హెూమము కుంకుమార్చన అన్న ప్రసాద వితర ణ సుమారు 700 మందికి అన్నదా న కార్యక్రమం నిర్వహించారు. శివ సాయి పార్క్ గణేష్ మండలి ఆధ్వర్యంలో మహిళలు భారీ సంఖ్యలో ప్రతి రోజు పాల్గొని నవరాత్రుల్లో ప్రతిరోజు ప్రత్యేక పూజలతో పాటు తీర్థప్రసా దాల వితరణ ప్రత్యేక భజన కార్యక్రమాలు అంతేకాకుండా సాయంత్రం అల్పాహార విందుతోపాటు కాలనీ మహిళలు భారీ సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు నిమజ్జనం సందర్భం గా గురువారం నాలుగో తారీఖు రోజున ఘనంగా నిమజ్జనం చేస్తామని అధ్యక్షుడు బోరెడ్డి శివారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బోరెడ్డి శివారెడ్డి కార్యదర్శి జగన్ కోశాధికారి ధరంపురి వర్కింగ్ అధ్యక్షులు యాద గిరి సభ్యులు ప్రభాకర్ జగన్ రెడ్డి, జగన్ రెడ్డి ఏపీ టాక్స్ రవి, కాపర్తి రాజు, రమేష్ ప్రవీణ్ స్వామి శ్రీనివాస్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## రాస్తారోకో

**సూర్య బీబీపేట్**



కాళేశ్వరం ప్రాజెక్ట్ పైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా మం డల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వైఖరికి నిరసనగా ధర్నా మరియు రస్తా రోకో కార్యక్రమం చేపట్టారు. మాజీ జెడ్పిటిసి ప్రేమ్ కుమా ర్ మాట్లాడుతూ ఇది కెసిఆర్ పైన చేస్తున్న కుట్ర మాత్రమే కాదు కాళేశ్వర ని ఎండబెట్టే ప్రయత్నంలో భాగంగానే ఇది జరుగుతున్నది. సిబిఐకి కాళేశ్వ రం ప్రాజెక్ట్ అప్పజెప్పడం అంటే పూర్తిగా ప్రాజెక్టును మూసేయ డమే నిన్నటి దాకా సిబిఐ పైన వ్యతిరేకంగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి ఒక్కరోజులోనే మాట ఎందుకు మార్చాడు.తెలంగాణా ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును సీబీఐ కి అప్పజెప్పడం వెంటనే ఉపసంహరించుకోవాలి. లేదం టేముస్ముందు ధర్నా కార్యక్రమాలు ఇంకా ఉధృతం చేస్తామని. అన్నారు. అంతేకాకుండా పైన కేసులు పెట్టడం మా పార్టీకి కొత్త కాదని అన్నారు.ఒక వైపు రైతులు పంటలకు యూరియా లేక అల్లాడిపోతుంటే వారి గురించి పట్టించుకునే వారే కరువయ్యారని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాలమణి,మండల యూత్ అధ్యక్షులు రజనీకాంత్, దుంప భూమేష్, మాజీ డైరెక్టర్ గంగాధర్, మాజీ ఏఎంసి డైరెక్టర్ బత్తిని జనార్ధన్,నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోయా వరి పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

**సూర్య రెంజల్**



ఇటీవల కురిసిన వర్షాల కు వరద ఉధృతికి నష్టపోయిన టువంటి సోయా మరియు వరి పంటలను ప్రాంతీయ చెరుకు మరియు వరి పరిశోధన శాస్త్రవేత్తలు పరిశీలిం చినట్లు మండల వ్యవసాయ అధికారి సిద్ధిరామేశ్వర్ తెలిపారు. మంగళవారం మండలంలోని కందకుర్తి, బోర్గం,నీలా, తాడిబిలో గ్రామా లను శివారులో నీట మునిగినటువంటి పంటలను శాస్త్రవేత్తలు సమత పరమేశ్వరి, సాయి చరణ్, రమ్య రాథోడ్ పంటలను పరిశీలించారు. రైతులకు పంటలు కాపా డుకోవడం కొరకు పలు సూచనలను చేపట్టారు. నీటి ముంపు కు గురి ఐన వరి పొలాలకు, మురుగు నీటి కాల్వ ల ద్వారా నీటిని తీసివేసుకుని 19.19.19 లేదా మల్టీ కే 10గ్రాములు ఒక లీటరు కలిపి పిచికారీ చేయా లి, బాక్టీరియా ఎండాకు తెగులు సోకిన పొలాలకు ప్లాంటమైసిన్ 0.4గ్రా ములు లీటర్ నీటికి కల్పి పిచికారీ చేసుకోవాలని సూచించారు. నీరు నిల్వ ఉండటం వలన కాండం కుళ్ళు ఆశించిన పొలాలలో టేబు కోనజోల్ 1మి. లీ లేదా ప్రొపైకానజోల్ 1మి. లీ ని లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకో వాలి. వీరి వెంట మండల వ్యవసాయ ఏఈవోలు రైతులు తదితరులు ఉన్నారు.

## ఆర్య నగర్ యూత్ గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**సూర్య ఇందూర్**



మంగళవారం ఆర్య నగర్ కాల నీలోని ఆర్య నగర్ యూత్ గణేష్ మండలి ఆధ్వ ర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ముందుగా వినాయక వద్ద పూజలు చేసి అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమంలో కాలనీవా సులు అందరు పాల్గొని భక్తిశ్రద్ధలతో దేవుని దర్శనం చేసుకుని అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమంలో యూత్ గణేష్ మండలి సభ్యులు ప్రణీత్, శ్యామ్ రెడ్డి, వర్ధన్ నితిన్ గౌడ్, మంగళ్, కీర్తి వర్ధన్, సాయి ఈశ్వర్,అర్జున్, నరసింహ, రాహుల్, ప్రజ్వల్, బబ్లు గౌడ్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఐ.డీ.ఓ.సీలో వినాయకునికి ప్రత్యేక పూజలు

**సూర్య ఇందూర్**



వినాయక చవితి వేడుకల్లో భాగం గా నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ప్రాంగణం (కలెక్టరేట్)లో ప్రతిష్టిం చిన వినాయకుడికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. వివిధ శాఖల అధికారు లు, ఉద్యోగులు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. వేద బ్రాహ్మణులచే సాంప్ర దాయ బద్ధంగా కుంకుమ పూజ నిర్వహించి ప్రసాద వితరణ గావించారు. రోజువారీగా వివిధ శాఖల ఆధ్వర్యంలో వినాయకుడికి భక్తి శ్రద్ధలతో పూజలు జరిపిస్తున్నారు. మంగళవారం నాటి పూజలో అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

## రికార్డు ధరకు దక్కించుకున్న వినాయకుడి లడ్డు

**సూర్య- ఇక్కనూర్**



మండలంలోని జంగ ంపల్లి పరిధిలో ఉన్న విజయ సాయి లేబొరే టరీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ప్రతిష్టిం చిన వినాయక నిమజ్జన కార్యక్రమం మంగళవారం ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా వినాయ కుడి లడ్డుకు వేలంపాట నిర్వహిం చగా కంపెనీలో ఉద్యోగులైన నరేష్, రమేష్, లక్ష్మణ్ లు సంయుక్తంగా 45 వేల 500 రూపాయలకు దక్కించు కున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్స రం వినాయకుడి లడ్డును దక్కించుకోవడం తమ అదృష్టమని, వినాయకుడి దయతో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు వారు చెప్పారు

## వినాయకుని దర్శించుకున్న చైర్మన్

**సూర్య- నవీపేట్**



నాళేశ్వర్ గ్రామంలో బ్రదర్స్ యూత్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన వినాయకునికి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు మగ్గరి హన్మాండ్లు సతీ సమేతంగా మంగళ వారం పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ. గ్రామ ప్రజలంతా సుఖ, సంతో షాలతో ఉండాలని పాడిపంటలు పుష్కలంగా పండాలని గణనాథుడి ఆశీ స్సులు గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని గణనాథునికి కుటుంబ సమే తంగా పూజలు నిర్వహించి మొక్కులు తీర్చు కోవడం జరిగిందని తెలిపారు. గత 8 సంవత్సరాలుగా గ్రామానికి చెందిన కొంతమంది యువకులు అన్నదమ్ముల కలిసిమెలిసి ఉంటూ బ్రదర్స్ యూత్ గా ఏర్పడి గణనాథున్ని ప్రతిష్టించుకోవడం అభినందనీయమని కొనియా డారు. ఈ పూజా కార్యక్రమంలో ఆయనతో పాటు బ్రదర్స్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై సిబిఐ విచారణ కు నిరసనగా ధర్నా

**సూర్య వేల్పూర్**

కాళేశ్వరం ప్రాజెక్టు పై సిబిఐ విచారణకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశించిన పిదప వేల్పూర్ మండలంలోని టిఆర్ఎస్ నాయకులు దీనిని నిరసిస్తూ వేల్పూర్ ఎక్స్ రోడ్ వద్ద ప్రశాంత్ రెడ్డి ఆదేశాల మేరకు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రైతులకు ఎంతో మేలు జరిగిందని దీనిపై కాంగ్రెస్ పార్టీ లేనిపోని దుష్ప్రసారాలు చేస్తూ కావాలనే కెసిఆర్ ను బదనాం చేస్తున్నట్లుగా పేర్కొన్నారు. రాష్ట్రంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరం రివర్స్ పంపింగ్ ఏర్పాటుచేసి రాష్ట్రంలోనే కాకుండా ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన కేసీఆర్ ను చూసి ఓర్వలేని కాంగ్రెస్ ప్రభుత్వం సి.బి.ఐ విచారణకు ఆదేశించిందని మండిపడ్డారు. జస్టిస్ గోష్ నివేదిక ఏకపక్షంగా ఉందని అలాగే ఘోష



నివేదిక ను తప్పు పట్టడంతో టిఆర్ఎస్ పార్టీపై లేనిపోని నిరాధారణలు చేసి కేసును సిబిఐ కి అప్పగించడంలో సీఎం రేవంత్ రెడ్డి ఉత్సాహం చూపుతున్నారని ఎద్దేవా చేశారు. ఈసారి జరిగే స్థానిక ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అధిక స్థానాలను గెలుచుకుంటుందని అలాగే జెడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీఎన్నికల్లో ఎగరవేస్తుందని విషయం గ్రహించిన ముఖ్యమంత్రి కావాలని కాళేశ్వరం ప్రాజెక్టును తప్పు పట్టి విచారణ ఆదేశించడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడమే కాక ప్రజల దృష్టిలో చేతగాని ప్రభుత్వం గా మారిందని అన్నారు టిఆర్ఎస్ హయాంలో రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని ఇప్పుడు యూరియా కోసం ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారని అన్నారు. క్షేత్రస్థాయిలో పరిపాలన చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో పాలన కొరకు పాకులాడుతుందని అన్నారు. ఢిల్లీకి మూటలను మోసే రేవంత్ రెడ్డికి రైతు గోస అర్థం కాకపోవడం విడ్డూరంగా ఉందని ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు .ఏది ఏమైనా కడిగిన ముఖ్యంలా కేసీఆర్ హరీష్ రావులు కాళేశ్వరం ప్రాజెక్టు సిబిఐ విచారణపై పై విజయం సాధిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నవ భారత్ సాక్షరతా కార్యక్రమము(ఉల్లాస్)

**- మండల స్థాయి శిక్షణ**

**సూర్య కమ్మర్ పల్లి**

15 సంవత్సరాల పై బడిన నిరక్షరాస్యులైన వయోజను లందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్ది దేశ అక్షరాస్యతను పెంచే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం ఉల్లాస్(సమాజం లో అందరికీ జీవితకాల అభ్యాసం పై అవగాహన) అనే



కార్యక్రమాన్ని ప్రారంభించిందని .దానిలో భాగంగా మహిళలను అక్షరాస్యులుగా మార్చితే కుటుంబం మొత్తం అభివృద్ధి పథంలో నడుస్తుందని భావించి ముందుగా మహిళా స్వయం సహాయక సంఘాలలో నిరక్షరాస్యులుగా ఉన్న మహిళలను అక్షరాస్యులుగా మార్చే కార్యక్రమాన్ని ఈ నెల 8 వ తేదీ నుండి ప్రారంభిచుకోవాలని ఎంపీడీఓ రాజా శ్రీనివాస్ తెలిపారు. తర్వాత స్థానిక మండల విద్యాధికారి ఆంధ్రయ్య మాట్లాడుతూ చదువు యొక్క ప్రాధాన్యాన్ని,నిత్య జీవితంలో చదువుకోనీ వారు ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నారో తెలిపి వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దే బృహత్తర కార్యక్రమంలో మనందరం భాగస్వాము లు కావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాలలో నిరక్షరాస్యులను ఎలా గుర్తించాలో ...మరియు వారికి విద్య నేర్పడానికి వాలంటరీ టీచర్ లను ఏవిధంగా గుర్తించాలో.వాలంటరీ టీచర్లు ఎలా బోధన చేయాలనే విషయాల పై ప్రతి గ్రామ పంచాయతీ నుండి ఒక ఉపాధ్యాయుడు మరియు స్వయం సహాయక సంఘాల వివోఏలకు మండల రిసోర్స్ పర్సన్స్ శంకర్ గౌడ్,ప్రసాద్ శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం కిరణ్ గారు,స్థానిక పాఠశాల ప్రిన్సిపాల్ సాయన్న, బషీరాబాద్ ప్రిన్సిపాల్ గంగాధర్ పాల్గొన్నారు.

## గణేష్ మండపాల వద్ద ప్రత్యేక పూజలు

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండల ంలోని పలు గ్రామా ల్లో గణేష్ మండపాల వద్ద ప్రత్యేక పూజల ను నిర్వహించి అన్నప్రసాద కార్యక్ర మాలను చేపట్టారు ఇందులో



భాగంగా పచ్చలనడుకూడా గ్రామంలోని ఏఆర్ యూత్ ,వేల్పూర్ లోని గాంధీ యూత్ ,పోచంపల్లిలో 11 బ్రదర్స్ యూత్ ,పడగల్లో బీసీ హాస్టల్ లోని ఏర్పాటు చేసిన గణనా థులకు ప్రత్యేక పూజలు చేసి సత్యనారాయణ వ్రతాలను నిర్వహించారు .కొన్ని గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించి స్వామివారికి పూజలను చేసి వారి వారి మొక్కులను చెల్లించుకున్నారు. అదేవిధంగా అన్నప్రసాద కార్యక్ర మాలను నిర్వహించి సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాల్లో యువజన సంఘాల సభ్యులు గ్రామస్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను కార్యక్రమాలను చేపట్టారు.

## బీసీ బిల్లుతో బడుగు, బలహీన వర్గాలకు మేలు

**- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి**

**సూర్య కామారెడ్డి టౌన్**

బీసీ బిల్లుతో బడుగు బలహీన వర్గాలకు ఎంతో మేలు చేస్తుందని టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మంగళ వారం కామారెడ్డిలో విలేకరులతో మాట్లాడారు. వరద బాధితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలిచి



వారిని ఆదుకుంటుందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కాళేశ్వరం అవినీతి జరిగిందని, అందుకే ప్రభుత్వం సీబీఐ విచారణ ప్రభుత్వం కోరిందన్నారు. బీఆర్ఎస్ లో అంతర్గత కుమ్ములాటలు సాగుతున్నాయని, కవిత హరీష్ రావు పై ఆరోపణలు చేయడం దీనికి నిదర్శనమన్నారు. అవినీతి జరిగినట్లు కవిత వెల్లడించిందని, ప్రజలందరూ దీనిని గ్రహించార ని తెలిపారు. అనంతరం వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

**విమర్శలు పక్కన పెట్టి కవితను సస్పెండ్ చేయాలి**

ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం పక్కన పెట్టి పార్టీ నుంచి కవితను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం అవినీతిపైన అసెంబ్లీలో చర్చ తర్వాత ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్న హరీష్ రావు అవినీతిపై కవిత ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు.

## వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలంలోని రామన్నపేట గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఇందులో భాగంగా వైఎస్



రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .ఆయన రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు ఆయన పాలనలో ప్రజలు రైతులు సుఖ సంతోషాలతో ఉన్నారని ఆయన చేసినటువంటి పనులు మర్చిపోలేని అంటూ గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## త్రిశూల్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**సూర్య కమ్మర్ పల్లి**

హాసాకొత్తూర్ గ్రామంలో త్రిశూల్ వారి యూత్ ఆధ్వర్యంలో సోమవారం రోజున మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో వినాయక ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఘనంగా



యూత్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు సుమారు వెయ్యికి పై భక్తులు మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ ప్రత్యేక కార్యక్రమ ంలో త్రిశూల్ యూత్ సభ్యులు రుత్విక్, సదానంద్, బావదేష్, శశాంక్, మున్నా, అనిల్,హరీష్, పృథ్వి పాల్గొన్నారు.

## నీట మునిగిన పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

**సూర్య- నవీపేట్**



భారీ వర్షాలతో గోదావరి పరివాహక ప్రాంతాలైన నందిగాం, అల్జాపూర్ గ్రామాలలో వరద ముంపుకు గురైన పంట పొలాలను ప్రాంతీయ చెరకు మరియు వరి పరిశోధన సంస్థ అధిపతి డాక్టర్ సమత పరమేశ్వర్ మండల వ్యవసాయ అధికారి నవీన్ కుమార్ తో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ముంపుకు గురైన వరి పొలాలలో నిలువ ఉన్న మురుగునీటిని కాలువల ద్వారా తొలగించాలని అన్నారు. 19,19,19 లేదా మల్టీకే 100 గ్రాములు ఒక లీటర్ కలిపి పిచికారి చేయాలని, బ్యాక్టీరియా ఎండాకు తెగులు సోకిన పొలాలను ప్లాంటమైసిన్ 0.4 గ్రాములు లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. నీరు నిల్వ ఉండటం వల్ల కాండము కుళ్ళు ఆశించిన పొలాల్లో టేబుకోనజోల్ 1 మిల్లీ లీటర్ లేదా ప్రొపైకానజోల్ 1 మిల్లీ లీటర్ ను నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు సాయిచరణ్, రమ్య రాథోడ్, రైతులు పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ ఫౌండేషన్ తిమ్మయ్య సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యావసరాల సరుకులు పంపిణీ

**సూర్య కామారెడ్డి టౌన్**

ఎస్ ఆర్ ఫౌండేషన్ తరపున ఆపద్బాంధవుడు తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో గత వారంలో కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న వరద బాధితులకు ఒక నెలకు సరిపడా 150 కుటుంబాలకు మంగళవారం రోజున



జి ఆర్ కాలనీలో కౌండిన్య కాలనీలో తూర్పు హౌసింగ్ బోర్డ్ కాలనీలో బాధితులకు సరుకులు పంపిణీ చేయడం జరిగింది., అంతేకాకుండా ఎంతమందికి చదువుకునే పుస్తకాలు వరదల్లో చెరిగిపోయాయి వారందరికీ ఏమి అవసరాలు ఉన్నాయో అవన్నీ తెలుసుకొని పంపిణీ చేయడం జరుగుతుందని సుభాష్ రెడ్డి ప్రత్యేకంగా తెలియడం జరిగింది ,. ఈ కార్యక్రమంలోఎస్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు వెంకట్ గౌడ్, మట్టా శ్రీనివాస్, అశోక్ గౌడ్,రాజా గౌడ్,రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు,శంకర్ గౌడ్,స్వామి ,భూమ్ రెడ్డి, సంజీవ్,ఆది రాజేష్,నీల సంజీవ్,శేఖర్,జ్ఞానేశ్వర్, రామచంద్ర నాయక్,, మహేందర్,శంకర్ నాయక్, బాల్ నర్సు, తోపాటు బిబిపేట్ జనగామ గ్రామాలకు చెందిన సుభాష్ రెడ్డి అనుచరులు పాల్గొన్నారు.

## విగ్రహ దాతకు సన్మానం

**సూర్య- నవీపేట్**



దర్యాపూర్ మహాలక్ష్మి ఆలయంలో ప్రతిష్టించిన వినాయకుని విగ్రహ దాత మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భీమర్తి మోహన్ ను మహాలక్ష్మి యువజన సంఘం సభ్యులు మంగళవారం ఘనంగా సన్మానించారు. అనంతరం వినాయకుని వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వినాయక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు కార్యక్రమాలు నిర్వహించి అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి గణేష్ యువజన సంఘం నాయకులు ఓడ్డే రవి మాట్లాడుతూ. ముందుగా విగ్రహ దాత భీమర్తి మోహన్ కు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. మహాలక్ష్మి యువజన గణేష్ మండలి తరపున సహకరించిన భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో సైతం అందరి సహాయ సహకారాలతో ఇలాగే కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడల దేవరాజ్, గుంజ మైహిపాల్, జడల నరేష్, రాము, నరసయ్య వరుణ్, గోపి, పాషా, హైమద్, ఆంజనేయులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని టేకిర్యాల చెరువు వద్ద వినాయక చవితి నిమజ్జనాల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, మరియు జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని శాఖల సమన్వయంతో నిమజ్జన కార్యక్రమాన్ని సజావుగా, సురక్షితంగా నిర్వహించేందుకు అధికారులు సమగ్ర ప్రణాళిక తో పని చేయాలని సూచించారు. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణకు పటిష్టమైన బందోబస్తు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజలు శాంతియుతంగా, ఆనందంగా పండుగ జరుపుకునేలా అన్ని తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ముఖ్యంగా నిమజ్జన జరిగే ప్రదేశాల్లో గజఈతగాళ్లు (స్విమ్మర్లు), రెస్క్యూ టీములు, వైద్య సహాయ బృందాలను సిద్ధంగా ఉంచాలని



సంబంధిత అధికారులకు ఆదేశించారు. అలాగే ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించి, సీసీ కెమెరాలు మరియు డ్రోన్ల ద్వారా ఎప్పటికప్పుడు నిఘా ఉండేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అలాగే, డీజేలకు స్వస్తి – సాంప్రదాయ పద్ధతిలో పండుగలు జరుపుకుందాం అని ప్రజలకు పిలుపునిచ్చారు. డీజేల వలన శబ్ద కాలుష్యం పెరిగి చిన్నపిల్లలు, విద్యార్థులు, వృద్ధులు, రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, హార్ట్ ఎటాక్ వచ్చే అవకాశాలు పెరుగుతున్నాయని ఎస్పీ వివరించారు. డీజే సంస్కృతి యువతలో తప్పుదారి పట్టించే పరిస్థితులను సృష్టిస్తోందని కూడా అన్నారు .గౌరవ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రజల ఆరోగ్యం, శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా కామారెడ్డి జిల్లా పరిధిలో డీజేల వినియోగాన్ని పూర్తిగా నిషేధించామని స్పష్టం చేశారు. ప్రజలు సాంప్రదాయ పద్ధతిలో, శాంతియుతంగా, ఉత్సాహభరితంగా పండుగను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, కామారెడ్డి ఆర్డీఓ శ్రీమతి వీణ, తహసీల్దార్ జనార్ధన్, మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, పోలీస్, ఇరిగేషన్, విద్యుత్, ఆర్ అండ్ బి, ఫిషరీస్, మున్సిపల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనానికి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు

**- ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**సూర్య కామారెడ్డి**

ఎలాంటి అంచనీయ సంఘటన జరగకుండా గణేష్ నిమజ్జనానికి కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారు లను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తో కలిసి గణేష్ నిమజ్జనం నిర్వహించనున్న టేక్రి యాల్ చెరువును పరిశీలించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కామారెడ్డి పట్టణమును అనుకొని ఉన్న టేక్రియల్ చెరువులో గణేష్ నిమజ్జనం సందర్భంగా దాదాపు 700 లకు పైగా గణేషులను నిమజ్జనం చేసే అవకాశం ఉన్నదని ఆ రద్దిని దృష్టిలో పెట్టుకొని గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి ఆపస్థితి కలగకుండా టేక్రియాల్ చెరువు వద్ద ముందస్తు అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. చెరువులోకి



ఎవరు పడితే వారు వెళ్లకుండా బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలని, గణేష్ లను నీళ్లలో వేయడానికి పెద్ద క్రేను, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని, వాటర్ ప్రూఫ్ షామియానా ఏర్పాటు చేసి రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్, ఫిషరీస్ ఫైర్ తదితర శాఖలచే కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని గణేష్ లకు తగలకుండా విద్యుత్ వైర్లను పైకి పెంచాలని, విద్యుత్ లైట్ లను ఏర్పాటు చేయాలన్నారు. చెరుకు వచ్చే రహదారికి మరమ్మత్తు చేసి సిద్ధం చేయాలని, ఈనెల 4, 5, 6 తేదీలలో అధిక సంఖ్యలో వినాయకులు వస్తా యి కాబట్టి గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి వరుస క్రమంలో నాయకులను నీళ్లలో వేసేలా పర్యవేక్షించాలని సూచించారు. కామా రెడ్డి ఆర్డీవో, తాసిల్దార్, పోలీస్ మరియు ఇతర శాఖల అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించా రు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, కామారెడ్డి ఆర్డిఓ వీణ, తాసిల్దార్ జనార్ధన్, మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, పోలీస్, ఇరిగేషన్, విద్యుత్, ఆర్ అండ్ బి, ఫిష రీస్, మున్సిపల్ తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం టేక్రియాల్ లో వినాయకులు వచ్చే రహదారిని పరిశీలించారు.

## అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ

**సూర్య కామారెడ్డి టౌన్**



జిలా కేంద్రంలో అకాల వర్షాల కారణంగా నీరు ఇళ్ళలో మరియు కాలనీల పూర్తి స్థాయిలో జలమయం అయిన హౌసింగ్ బోర్డ్ మరియు బతుకమ్మ కుంట కాలనీ వాసులకు నిత్యావసరాల సరకులు అంబేద్కర్ సేవా సమితి అంతర్జాతీయ వారి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర ఇన్చార్జి భూపల్లి భీమ్ రావు మరియు జిల్లా ఇంచార్జ్ ద్యామాని భూపతి మరియు లేగ్గేల.రాజు , బండారి. జయ, రాములు తదితరులు పాల్గొన్నారు

## ఆకట్టుకున్న టిఎల్ఎం మేళ

**సూర్య.బీర్కూర్**



బీర్కూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మండల విద్యాధికారి వెంకన్నతో కలిసి తాహసిల్దార్ భుజంగరావు టిఎల్ఎం మేళాను ప్రారంభించారు. విద్యాధికారి వెంకన్న మాట్లాడుతూ విద్యార్థులకు ప్రయోగాత్మకంగా బోధించడం వలన విద్యార్థు లలో సామర్థ్యాలు మెరుగు పడడం తో పాటు సులభంగా అర్థం చేసుకుం టారని, అలాగే టిఎల్ఎం మేళాలు నిర్వహించడం వల్ల ఉపాధ్యాయుల్లో సృజనాత్మకత పెరిగి, వినూ త్న రీతిలో బోధన పద్ధతులను అవలంబిస్తారని ఆయన తెలియజేశారు. అనంతరం మేళా లో ఉత్తమ పద్ధతుల ద్వారా బోధించేటువంటి ఉపాధ్యా యులకు బహు మతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి మెహబూబ్, మాజీ ఎంపీపీ రఘు, సూపరింటెండెంట్ భాను ప్రకాష్, యామ రాములు, శశికాంత్, బసవరాజ్, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 4న ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన!

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఈనెల 4న సీఎం రేవంత్ రెడ్డి పర్యటించనున్నట్లు విశ్వసనీయ సమాచారం. మేరకు ఈ నెల 4 న ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని , లింగంపేట మండలానికి హెలికాప్టర్ ద్వారా రానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. అక్కడ్నుంచి రోడ్డు మార్గం ద్వారా ఎల్లారెడ్డి మండలంలోని కళ్యాణి ప్రాజెక్టు, బొగ్గుగుడిసె ప్రాంతాన్ని పరిశీలిస్తారు. అనంతరం నాగిరెడ్డిపేట మండలం పోచారం ప్రాజెక్టు వద్ద వరద తాకిడికి కొట్టుకుపోయిన వంతెనను, ప్రాజెక్టు ఓవర్ హెడ్ వద్ద మట్టి కొట్టుకుపోయిన ప్రాంతాన్ని సీఎం పరిశీలించనున్నారు. ఆ తరువాత అగ్రికల్చర్ కళాశాలలో అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించనున్నారు. కాగా సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు పర్యవేక్షిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.!.

## జూదస్తావరం పై దాడి పలువురు అరెస్ట్

**సూర్య. బీర్కూర్**

బీర్కూరు మండల కేంద్రంలోని గోసంగి కాలనీలో జూద స్థావరంపై పోలీసులు దాడి చేసి 13 మందిని అరెస్టు చేసినట్లు స్థానిక ఎస్సై రాజశేఖర్ తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు దాడి చేసినట్లు తెలిపారు. వారి వద్ద నుండి 8100 రూపాయలు,4 చారవానులు జప్తు చేయడం జరిగిందని , వినాయక మండపాల వద్ద పేకాట స్థావరాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## సైబర్ క్రైమ్ పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**సూర్య.లింగంపేట్**




సైబర్ క్రైమ్ పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని షీ టీం బృందం సభ్యురాలు సుప్రజ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం షీ టీం బృందంతో భద్రత విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సైబర్ క్రైమ్, మహిళలు,పిల్లల భద్రత,ఇవ్ టీజింగ్, రోడ్డు భద్రత విషయాలపై ప్రజలు జాగ్రత్తపడాలని సూచించారు. మైనర్ పిల్లలని ఎవరు పనిలో పెట్టుకోదని అవగాహన కల్పించారు. పైన విషయాల పైన సమాచారం ఇవ్వాలనుకుంటే కామారెడ్డి షి టీం టోల్ ఫ్రీ నెంబర్ 8712686094, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్1930 లకు ఫోన్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు రాంబాయి,షి టీం కానిస్టేబుల్ శ్రీశైలం వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి బస్టాండ్ లో నిర్మించిన, 10 షాపులకు టెండర్

**- దరఖాస్తు స్వీకరణ లో గందరగోళం**

**సూర్య ఎల్లారెడ్డి**



ఉమ్మడి నిజామాబాదు, కామారెడ్డి, జిల్లా లోని ఆర్టీసీ డిపో పరిధిలోని ఉన్న ఎల్లారెడ్డి నూతన బస్టాండ్ షాపుల టెండర్ దరఖాస్తు స్వీకరణ సందర్భంగా నిజామాబాద్ ఆర్టీసీ కార్యాలయంలో ఆర్టీసీ అధికారుల తీరుతో తీవ్ర గందరగోళం ఏర్పడినట్లు దరఖాస్తుదారులు తెలిపారు. ఇటీవల ఎల్లారెడ్డి బస్టాండ్ ను నూతనంగా నిర్మించారు. ఈ బస్టాండ్ పరిధిలో కొత్తగా 10 షాపులను నిర్మించగా వీటికి మంగళవారం టెండర్లు నిర్వహించి డీడీలు స్వీకరించారు. అయితే ఈ టెండర్ల విషయంలో కొద్ది మంది కోర్టుకు వెళ్లడంతో ప్రక్రియ నిలిచిపోయింది. దీంతో డీడీలు కట్టిన వారు తమ డీడీలు వెనక్కి ఇవ్వాలని కోరగా ఇందుకు నిరాకరించిన ఆర్టీసీ అధికారులు డీడీలను తర్వాత ఇస్తామని చెప్పడంతో అధికారుల తీరును నిరసిస్తూ డిడిలు కట్టినవారు ఆర్టీసీ అధికారులతో వాగ్వివాదానికి దిగారు. దీంతో అక్కడ గందరగోళం పరిస్థితి ఏర్పడింది. సమస్య పట్ల పోలీసుల కు తెలియడం తో అదోళన దారులను సమస్య తలెత్తకుండా సద్దు మనిగించారు.

## కే కే వై రోడ్డుపై రాకపోకలకు అంతరాయం

**సూర్య.లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని లింగంపల్లి ఖర్ధు ప్రాంతంలో బ్రిడ్జి పైన లోడ్ తో ఉన్న లారీ దిగబడి రాకపోకలకు అంతరాయం కలిగింది. మొన్న కూరిసిన భారీవర్షాల వల్ల బ్రిడ్జి పూర్తిగా కొట్టుక పోయింది. కామారెడ్డి నుండి పిట్లం రాకపోకలకు అంతరాయం కలగడంతో జిల్లా కలెక్టర్ దగ్గరుండి బ్రిడ్జి పను లు చేయించారు. ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు వెళ్లేందుకు తయారైన తాత్కాలిక బ్రిడ్జి, పనులు జరుగుతుండగానే సోమవారం ఉదయం ఐదు గంటల ప్రాంతంలో లోడుతో ఉన్న లారీ లింగంపేట్ నుండి కామారెడ్డికి వెళ్తుండగా లింగంపల్లి ప్రాంతంలో ఉన్న బ్రిడ్జి మధ్యలో లారీ దిగబడి రాకపోకలకు అంతరాయం కలిగింది. 6 గంటల పాటు ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న ఎస్సై దీపక్ కుమార్ పోలీసు బృందంతో అక్కడికి వెళ్లి లారీలో ఉన్న సంచులను హమాలీలతో దింపించి దిగబడి లారని అక్కడి నుంచి పంపించడంతో వాహనాలు వెళ్లేందుకు దారిని క్లియర్ చేయించారు.

## తాగి వాహనలు నడిపిన ఇద్దరికి జైలు

**సూర్య - నవీపేట్**



పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో భాగంగా మద్యం సేవించి వాహనలు నడుపుతు పట్టుబడిన నవీపేట్ గ్రామానికి చెందిన ఖురేషి చాంద్ పాషా, రెంజల్ మండలం దండిగుట్ట గ్రామానికి చెందిన వేముల రాజు లను మంగళవారం కోర్టులో హాజరు పరచగా స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జహాన్ బేగం రెండోసారి పట్టుబడిన ఖురేషి చాంద్ పాషా కు 8 రోజులు, వేముల రాజు కు 2 రోజుల చొప్పున జైలు శిక్ష విధించడం జరిగిందని ఎస్ఐ సిహెచ్ తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ. తాగి వాహనాలు నడపడం చట్టరీత్య నేరమని మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# పుస్తకాల బరువు ..చిన్నారులపై భారం

## నాటి పాఠశాలలు ..నేటి పోటీ ప్రపంచం మధ్య వ్యత్యాసం

**సూర్య బాన్సువాడ**

సమాజంలో విద్యా వ్యవస్థ ఏ దిశగా సాగుతోందన్న ప్రశ్నకు సమాధానం కోసం గతం, వర్తమానం మధ్య తేడాను పరిశీలించాల్సిన అవసరం ఉంది.

**నాటి చదువులు..**

ఆటపాటలతో కూడిన విద్య.ఒకప్పుడు పాఠశాల అనగానే స్నేహితుల గుంపులు,మధ్యాహ్న భోజన విరామం,మైదానంలో ఆటలు,ఉపాధ్యాయుల ప్రేమగల బోధన గుర్తుకొచ్చేవి. పుస్తకాలతో పాటు నీతి కథలు, సామాజిక విలువలు,సంస్కృతి బోధన విద్యలో భాగంగా ఉండేవి. బస్తాలు తేలికగా ఉండేవి.ఆటపాటలు,పల్లెటూరి జీవన శైలి,పుస్తకాలతో పాటు జీవన పాఠాలూ చదువులో భాగం అయ్యేవి.

**నేటి చదువులు..**

**ఫీజుల బరువు, పుస్తకాల మోత..**

కాలం మారింది,నేటి విద్యార్థుల పరిస్థితి పూర్తిగా విరుద్ధం. ప్రభుత్వ పాఠశాలలు పట్టణాల్లో తగ్గిపోవడంతో ప్రైవేట్ పాఠశాలల ఆధిపత్యం పెరిగింది.ఫీజుల రూపంలో తల్లిదండ్రులు బరువెక్కుతుండగా,పుస్తకాల రూపంలో చిన్నారుల భుజాలు భారమవుతు న్నాయి.8–12 ఏళ్ల పిల్లలు రోజుకు 10–12 కిలోల బస్తాలు మోసుతున్నారు. ఉదయం 8 గంటలకు పాఠశాలకు వెళ్లి, సాయంత్రం 5–6 గంటలకుఇంటికిచేరుతున్నారు.ఇంటికొచ్చిన తర్వాత ట్యూషన్లు,హోంవర్క్, టెస్టులు.చిన్నతనం ఆస్వాదిం చాల్సిన వయసులో,పిల్లలు పెద్దల




మాదిరి షెడ్యూల్ తో జీవించాల్సి వస్తోంది.

**ర్యాంకుల పోరు..**

పాఠశాలల మధ్య పోటీ రోజురోజుకు పెరుగుతోంది. “మా పాఠశాల ఫస్ట్ ర్యాంక్ సాధించింది”, “మా విద్యార్థులు IIT/NEET లో టాప్‌లో నిలిచారు” అనే ప్రకటనలే ఆ విద్యాసంస్థల ప్రతిష్ఠకు కొలమానం అయ్యాయి.ఈ ర్యాంకుల కోసం విద్యార్థులను ఒత్తిడి పెట్టి,బలవంతంగా పరీక్షల యంత్రాలుగా మార్చుతు న్నారు.చిన్నారులు కేవలం మార్కులకోసం చదువు తూ,సృజనాత్మకత, ఆటలు,కళలు కోల్పోతున్నారు.

**మానసిక, శారీరక సమస్యలు..**

చిన్న వయసులో బరువైన బ్యాగులు మోసే పిల్లల వెన్నెముక సమస్యలు పెరుగుతున్నాయి.క్రమంగా మానసిక ఒత్తిడికూడాఅధికమవుతోంది.మార్కులు రాకపోతే ఆత్మవిశ్వాసం కోల్పోతున్నారు. విఫలమైతే తీవ్ర నిరాశలోకి వెళ్లే పరిస్థితులు వస్తున్నాయి.కొన్ని సందర్భాల్లో ఆత్మహత్యలకు దారి తీసే ఘటనలు నమోదవుతున్నాయనీ వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

**తేలికపాటి బ్యాగ్ ... అమలులో సమస్యలు...**

ప్రభుత్వం “తేలికపాటి బ్యాగ్” విధానం ప్రవేశ పెట్టినప్పటికీ, అమలులో లోపాలు ఉన్నాయి. పుస్తకాల సంఖ్య తగ్గించడం, పాఠ్య ప్రణాళికలో మార్పులు చేయడం,ఆటలకు ప్రాధాన్యం ఇవ్వడం వంటి చర్యలు సరైన రీతిలో అమలుకాకపోవడంతో చిన్నారుల భారం తగ్గడం లేదు.విద్యను ర్యాంకుల కోసం కాకుండా జీవన నైపుణ్యాల కోసం బోధించాలి.చిన్నారులపై పుస్తకాల భారాన్ని తగ్గించి ఆటలకు, కళలకు సమయాన్ని కేటాయించాలి.తల్లిదండ్రులు కూడా మార్కుల పోటీ కంటే పిల్లల వ్యక్తిత్వ వికాసానికి ప్రాధాన్యం ఇవ్వాలని విద్యావేత్తలు సూచిస్తున్నారు.నేటి విద్యా వ్యవస్థలో చిన్నతనమేకనుమరుగవుతోంది. పుస్తకాల మోతలో పిల్లల కిలకిల నవ్వులు నిశ్శబ్దమవుతున్నాయి. ర్యాంకులు, మార్కులు,డిగ్రీలు జీవితానికి కొంతమేర అవసరమే అయినా,విలువలు, మానసిక ప్రశాంతత, ఆటపాటలేనిజమైన విద్య.పిల్లలకు స్వేచ్ఛ,సృజనాత్మ కత, ఆనందం ఇచ్చే విద్యా విధా నం అవసరం.లేదంటే రేపటి తరాలు ఆరోగ్యవంతంగా,ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగలేవు.

## మంత్రి తుమ్మలను కలిసిన వినయ్ కుమార్ రెడ్డి

**సూర్య మాక్లూర్**



రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మంగళ వారం ఆర్మూర్ నియోజకవర్గ ఇంఛార్జి వినయ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఆర్మూర్ నియోజకవర్గానికి నిధులు మంజూరు చేయాలని కోరారు.అనంతరం మంత్రి యూరియా పంపిణీ వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్య క్రమంలో మాక్లూర్ విండో ఛైర్మెన్ బురోల్ల అశోక్,ఆర్మూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ సాయిబాబా,కాంగ్రెస్ నాయకులు గంగాధర్ గౌడ్,పవన్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

**సూర్య,లింగంపేట్**



దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. లింగంపేట్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారా గౌడ్ ఆధ్వర్యంలో వైయస్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో లింగంపేట్ టౌన్ అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్, కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు కౌడ రవి,దురిశెట్టి అశోక్,ఎదుల్,జక్షాని రవి,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సుప్పాల రాజు,కమ్మరి రాజు, పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల్లో ఓటర్ లిస్టుల ప్రదర్శన

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని గ్రామపంచాయతీల్లో ఓటర్ లిస్టులను ప్రదర్శించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల కోసం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో ఓటర్ జాబితాలను గ్రామపంచాయతీల కార్యదర్శులు ప్రదర్శించారు. గ్రామాల్లోని ప్రజలు ఎవరైనా జాబితాలో తప్పులు ఉంటే చూసుకోవాలని ఎంపీడీవో గంగాధర్ మంగళవారం తెలిపారు. బంజపల్లి గ్రామపంచాయతీలో బంజపల్లి కార్య దర్శి భీమ్రావు, గాండ్ల రమేష్, అనీస్, కరోబార్ సాయిలు, మహేందర్, లతోపాటు ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శిలు ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్నికలకు ముందే ఫ్యాక్టరీ హామీని నిలబెట్టుకోవాలి

**- నిజాం షుగర్ ఫ్యాక్టరీ గేటు ముందు బోధన్ యువత సమావేశం**

**సూర్య బోధన్**



బోధన్ యువత ఆధ్వర్యంలో నిజాం షుగర్ ఫ్యాక్టరీ కార్మికుల పెండిరగ్ వేతనాలు రాష్ట్ర ప్రభు త్వం వెంటనే చెల్లించి, ఫ్యాక్టరీపై ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలి. బోధన్‌లోని అన్ని పార్టీలు కార్మికులకు అండగా ఉండాలి. షుగర్ ఫ్యాక్టరీ ప్రారంభంపై కార్మికులను, రైతులను మోసం చేస్తే సహిం చేదిలేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. స్థానిక శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి స్పందించి కార్మికుల వేతనాల చెల్లింపుకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని, లేని పక్షంలో బోధన్ యువత ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళ న చేస్తామని అన్నారు. కార్యక్రమంలో నిజాం షుగర్ ఫ్యాక్టరీ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అడ్లూరి శ్రీనివాస్, బోధన్ యువత సభ్యులు గంధం రాజేష్, బహుజన సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరివెసు సంతోష్ కురుమ, కార్మిక సంఘం నాయకులు రవిశంకర్ గౌడ్, బిజెపి నాయకులు కందికట్ల వాసు, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు జున్కెద్, బారసా నాయకులు ప్రవీణ్ జాదవ్,బీఎస్పీ బోధన్ అసెంబ్లీ ఇంచార్జ్ నీరడి రవి, నాగరాజు జిల్లా కన్వీనర్ (ఏఐఎస్‌బి), బారసా నాయకులు మహ్మద్ షైక్, ఎం.డి. మోసిన్ జిల్లా కన్వీనర్ (ఏఐఎఫ్‌డిఎస్), మీసాల నాగేష్ బోధన్ డివిజన్ కన్వీనర్ (టిజివిపి) తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ వేలం ప్రకటన

**సూర్య వేల్పూర్**




వేల్పూర్ మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ నిధులతో నిర్మించిన షట్టర్ రూములను వాణిజ్యపరమైన వ్యాపారము, హొటల్స్ , జిరాక్స్ సెంటర్లకు, కిరాయి ఇచ్చుటకు ఈనెల 6న సాయంత్రం నాలుగు గంటలకు బహిరంగ వేలం వేయబడుతుందని ఎంపీడీవో బాలకిషన్ తెలిపారు. ఆసక్తి గలవారు మండల పరిషత్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

## రాజకీయ కక్షపూరిత చర్యతోనే కెసిఆర్ పై అక్రమ కేసులకు ప్రయత్నాలు

**- రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



బీఆర్ఎస్ నాయకులు ఆందోళన రాస్త రోకో లో రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పాల్గొన్నారు. ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు నివేదిక అసెంబ్లీలో ప్రవేశపెట్టడంపై నిరసన గా డిచ్‌పల్లి నిజామాబాద్ ప్రధాన రహదారి పై బీఆర్ఎస్ నాయకులు రాస్తా రోకో చేశారు.నిరసన లో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాజకీయంగా కేసీఆర్ ను కాంగ్రెస్ పార్టీ ఎదుర్కోలేకనే అక్రమ కేసులు బనాయించాలని ప్రయత్నిస్తుందని ఆరోపిం చారు. అబద్దాల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనను మరిచి రాజకీయ కక్షలకు పాల్పడుతుందని అన్నారు. పరిపాలన చేతగాని కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండి పడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ తో ఉత్తర తెలంగాణ ప్రాంతం సస్యశ్యామలమైందని దీనిని ఓర్వలేకనే రేవంత్ రెడ్డి కెసిఆర్ పై అక్రమ కేసులకు తెరలేపాడని అని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ బాజి రెడ్డి జగన్ మోహన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శక్కరి కొండ కృష్ణ, గడ్కోల్ భూషణ్ రెడ్డి, పద్మారావు, మహేందర్ యాదవ్, తొర్లికొండ రాజు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

**సూర్య బోధన్**



బోధన్ నియోజకవర్గ మాజీ మంత్రి వర్యులు పి.సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు మీనార్ పల్లి గ్రామానికి చెందిన చాకలి గాయత్రి, సైదా బేగం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంగళవారం అందజేశారు. కార్యక్రమమానికి మాజీ మంత్రివర్యులు పి.సుదర్శన్ రెడ్డి, పిసిసి డెలిగేట్ గంగ శంకర్, మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, బి.మోతీరాం నాయక్ ఎక్స్.సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఏం.రవీంద్రబాబు పిఏసిసిఎస్ చైర్మన్, బి.మల్లేశ్వరరావు ఎక్స్ సర్పంచ్, ఎం.పమేశ్వరరావు, ఆదినారాయణ, పంచాయత్ కార్యదర్శి రేఖ, ఏం.జమున ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు, బశరథఆలి కాంగ్రెస్ కార్యకర్త, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్ల మరమ్మతులు తక్షణమే చేపట్టాలి

**సూర్య బాన్సువాడ రూరల్**



భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న రోడ్లను తక్షణమే మరమ్మతులు చేపట్టాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి ఆదేశించారు. మండలంలోని సంగోజిపేటలో ఇటీవల వర్షాలకు ధ్వంసమైన రోడ్లను మంగళవారం అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా రోడ్ల మరమ్మతు పనులను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. రోడ్ల మరమ్మ తులు వేగంగా పూర్తి చేసి గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వరప్రసాద్, ఎంపీడీవో ఆనంద్, పిఆర్ ఏఈ, మాజీ ఎంపిటిసి జెట్టి హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాపూర్ లో ఘనంగా గణేష్ నిమజ్జనం ఉత్సవం

**సూర్య రెంజల్**



మండలంలోని కళ్యాపూర్ లో ఘనంగా గణేష్ నిమజ్జనం ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఏడవ రోజు పర్వదినాన్ని పురస్కరించుకొని గణనాథుని నిమజ్జన ఉత్సవ కార్యక్రమాన్ని సంస్కృతిక కార్యక్రమాలు, భజన కార్యక్రమాలు, డీజే, భాజా భజంత్రీల చప్పుల మధ్య నృత్యాలు చేస్తూ గణేష్ ఊరేగింపును చేపట్టారు. గ్రామంలోని గణేష్ మండపాల వద్ద లడ్డు వేలం పాటలను నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై చంద్రమోహన్ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు,యువతీ, యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.

# గణేష్ శోభయాత్రాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

## - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**సూర్య ఇందూర్**

నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణ రెడ్డి, పోలీస్ కమీషనర్ పీ. సాయి చైతన్య గారితో కలిసి గణేష్ శోభాయాత్ర రూట్ మ్యాప్ మరియు వినాయకుల భావి దగ్గర జరిగే నిమజ్జన కార్యక్రమాల ఏర్పాట్లు పరిశీలించడం జరిగింది నేడు. ఈ సందర్భంగా వారు ప్రధాన రోడ్లు, శోభాయాత్ర మార్గాలు, నిమజ్జన గట్ల వద్ద తీసుకోవాల్సిన భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుద్ధ్యం, విద్యుత్ సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులకు తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలు భద్రతగా, శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని అన్నారు, ప్రభుత్వ యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తున్నదని తెలిపారు. నిమజ్జన దినాన ఎటువంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్ గణేష్ నిమజ్జన ఏర్పాట్లకు సంబంధించి తీసుకుంటున్న చర్యలను ఎమ్మెల్యే గారికి వివరించారు. అన్ని శాఖల సమన్వయంతో పటిష్టమైన



ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అంకిత్, నగర మున్సిపల్ కమీషనర్ దిలీప్ కుమార్ మరియు జిల్లా అధికారులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో...

**సూర్య కామారెడ్డి టౌన్**



బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే గంపగోవర్ధన్, బి ఆర్ ఎస్ పార్టీ కామారెడ్డి జిల్లా అద్యక్షులు యంకె ముజీబోద్దీన్ నాయకత్వంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ పైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తా వద్ద ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. కామారెడ్డి జిల్లాలోని 25 మండలాల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా ధర్నా, రస్తారోకో కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు, జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కెసిఆర్ పైన చేస్తున్న కుట్ర మాత్రమే కాదు....తెలంగాణ నదీ జలాలను పక్క రాష్ట్రాలకు తరలించి, కాళేశ్వరాన్ని ఎండబెట్టే ప్రయత్నంలో భాగంగానే జరుగుతున్నది అన్నారు. సిబిఐకి కాళేశ్వరం అప్పజెప్పడం అంటే పూర్తిగా ప్రాజెక్టును మూసేయడమే నిన్నటిదాకా సిబిఐ పైన వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఒక్కరోజు లోనే మాట ఎందుకు మార్చాడు. తెలంగాణా ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును సీబీఐ కి అప్పజెప్పడం వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. లేదంటేముమ్ముందు ధర్నా కార్యక్రమాలు ఇంకా ఉదృతం చేస్తామని హెచ్చరించారు. బెదిరింపులు కేసులు మా పార్టీకి కొత్త కాదని అన్నారు. ఒక వైపు రైతులు పంటలకు యూరియా లేక అల్లాడిపోతుంటే వారి గురించి పట్టించుకునే వారే కరువయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పట్టణ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ

**సూర్య కామారెడ్డి టౌన్**

అన్న ప్రసాద్ వితరణకు డాక్టర్ పుట్ట మల్లికార్జున్ దంపతులు గణేష్ మండపానికి సహకరించారు.కామారెడ్డి పట్టణ కేంద్రం మంగళవారం పట్టణ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో గంగపుత్ర సంఘం కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గంగపుత్ర సంఘం భవాని రోడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. మధ్యాహ్నం2 గంటలకు అన్నదాన వితరణ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో మరియు అధ్యక్షులు కోరుపాల మహేందర్. ప్రధాన కార్యదర్శి కొరపాల సురేష్. ఉపాధ్యక్షులు. పాక నారాయణ. కార్యదర్శి. మరియు కార్యవర్గ సభ్యులు పంపరి విజయ్ కుమార్. దువ్వల సత్యనారాయణ. అనిల్ కుమార్. కుంట ఎల్లయ్య . దువ్వల రవికాంత్. రవికాంత్. గాద మహేందర్. అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జూదస్తావరం పై దాడి పలువురు అరెస్ట్

**సూర్య, బీర్కూర్**

బీర్కూరు మండల కేంద్రంలోని గోసంగి కాలనీలో జూద స్థావరంపై పోలీసులు దాడి చేసి 13 మందిని అరెస్టు చేసినట్టు స్థానిక ఎస్సై రాజశేఖర్ తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు దాడి చేసినట్లు తెలిపారు. వారి వద్ద నుండి 8100 రూపాయలు,4 చారవానులు జప్తు చేయడం జరిగిందని , వినాయక మండపాల వద్ద పేకాట స్థావరాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## శ్రీ ఓం గణేష్ మండలి యందు అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ , పోలీస్ కమిషనర్

**సూర్య ఇందూర్**



పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో గల శ్రీ ఓం గణేష్ మండలి వద్ద నేడు మధ్యాహ్నం సమయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిధిలుగా నిజామాబాద్ జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, పాల్గొన్నారు.మొదట పూజా కార్యక్రమం అనంతరం నిజామాబాద్ జిల్లా కలెక్టర్ మరియు పోలీస్ కమిషనర్ కలిసి అన్నదాన కార్యక్రమం లో పాల్గోని వచ్చినటు వంటి వారికి స్వయంగా భోజనం వడ్డించడం జరిగింది. ఈ అన్నదాన కార్య క్రమంలో పెద్ద మొత్తంలో స్నేహా సొసైటీ విద్యార్థులు , మరియు పోలీస్ సిబ్బంది, సామన్య ప్రజలు హాజరు కావడం జరిగింది. ఈ కార్యమ్రం లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ దినేష్ , అదనపు డి.సి.పి ( అడ్మిన్ ) జి.బస్వా రెడ్డి , DM & HO రాజశ్రీ , AD ఫిషారీస్ ఆంజనేయులు , నిజామాబాద్ టౌన్ ఏసిపి రాజా వెంకట్ రెడ్డి ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ , రిజర్వు ఇన్స్పెక్టర్స్ లు , ఆర్.ఎస్.ఐలు , ఏ.ఆర్ హెడ్ క్వార్టర్ సిబ్బంది, రేంజ్ కార్యాలయం సిబ్బంది , పోలీస్ కార్యాలయం సిబ్బంది , పోలీస్ గణేష్ మండలి సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## వైయస్సార్ ఆశయ సాధనకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుంది

**సూర్య- బిక్కనూర్**

మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధనకు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి లు చెప్పారు. మంగళవారం వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్సార్ హాయంలో ఏకకాలంలో రుణమాఫీ జరిగిందని, ఆయన బాట లోనే రాష్ట్రంలో రైతులకు సంబంధించిన రెండు లక్షల రుణమాఫీ జరిగిందని, ప్రతి ఒక్కరికి ఆరోగ్యశ్రీని 10 లక్షల వరకు పెంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమ్ రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు అందె దయాకర్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కుంట లింగారెడ్డి, సొసైటీ చైర్మన్ గంగాల భూమయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్, మాజీ వైస్ ఎంపీపీ లింబాద్రి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, పార్టీ సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, గాల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, నీల ఆంజనేయులు, తాటిపాముల విజయ్ కుమార్ గౌడ్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

**సూర్య బోధన్**

బోధన్ నియోజకవర్గ మాజీ మంత్రి వర్యులు పి.సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు మీనార్ పల్లి గ్రామానికి చెందిన చాకలి గాయత్రి, సైదా బేగం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంగళవారం అందజేశారు.

## రైతు కుటుంబానికి ప్రమాద బీమా చెక్కు అందజేత

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్రానికి చెందిన నీల ఇస్తారీ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, అతని కుటుంబా నికి జనతా బీమా ద్వారా మం జూరైన రెండు లక్షల ప్రమాద బీమా చెక్కును మంగళవారం సొసైటీ చైర్మన్ గంగల భూమయ్య బాధిత కుటుం బానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముచ్చర్ల రాజి రెడ్డి, పాలకవర్గ సభ్యులు మహి పాల్ రెడ్డి,నర్సింలు,మద్దూరి నర్సింలు, సాయిలు, వెంకటి గౌడ్, సాజీద్, కార్యదర్శి రాజు, సిబ్బంది రవికిరణ్ పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి

**సూర్య- బిక్కనూర్**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెంద కుండా ప్రతి గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, మండల వైద్యాధికారి హెమిమా చెప్పారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్య సిబ్బందికి, ఆశా కార్యకర్త లకు వైద్య శిబిరాల ఏర్పాటుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## కుట్రపూరితంగానే కాలేశ్వరంపై సిబిఐ దర్యాప్తు

**సూర్య- బిక్కనూర్**

స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందాలని ఉద్దేశంతో కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఏకమై కాలేశ్వరంపై సిబిఐ దర్యాప్తు చేపడుతున్నట్లు ప్రకటించడం హేయమైన చర్య అని బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అత్తిలి శ్రీనివాస్ ఆరోపించారు. మంగళవారం పార్టీ పిలుపుమేరకు స్థానిక సినిమా టాకీస్ చౌరస్తా వద్ద పార్టీ నాయకులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అందె మహేందర్ రెడ్డి, తునికి వేణు, సాయిరెడ్డి, పోతిరెడ్డి, భూమి రెడ్డి, వెంకట్ రెడ్డి, పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు దేవర లక్ష్మి,అన్ని గ్రామాల పార్టీ సీనియర్ నాయకులు, అధ్యక్షులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## రామేశ్వర్ పల్లెలో అన్న ప్రసాద వితరణ

**సూర్య- బిక్కనూర్**

వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా మండలంలోని రామేశ్వర్ పల్లిలో మంగళ వారం స్థానిక రెడ్డి కళ్యాణ మండపంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తక్కల్ల నర్సారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వినాయకుడి దీవెనలతో విఘ్నాలు తొలగి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్ర మాన్ని ప్రారంభించినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు తక్కల్ల బాపు రెడ్డి, నాగర్తి చంద్రారెడ్డి,రెడ్డిగారి నరేందర్ రెడ్డి, సందుగారి రవీందర్ రెడ్డి, పైళ్ళ శ్రీనివాసరెడ్డి గ్రామస్తులు వినాయక మండప నిర్వాకు లు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## డీజే యజమానులు పోలీసులకు సహకరించాలి

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని డిజె సౌండ్ యజమా నులు పోలీసులకు సహకరించాలని ఎస్సై ఆంజనేయులు సూచించారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిర్వహించే నిమజ్జనా కార్యక్రమానికి డీజే బాక్స్ లను మండప నిర్వాహకులకు ఇవ్వవద్దని, రాష్ట్ర పోలీస్ శాఖ ఆదేశాల మేరకు డీజేలు నిషేధించడం జరిగిందని, ఎవరైనా పోలీస్ నిబంధనలకు విరుద్ధంగా మండప నిర్వాహకులకు డీజేలు ఇస్తే సీజ్ చేయడం జరుగు తుందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది డీజే యజమానులు పాల్గొన్నారు.

## దేశ ప్రజలు ప్రధాని మోడీకి రుణపడి ఉంటారు

**సూర్య- బిక్కనూర్**

దేశ ప్రజలు ప్రధాని నరేంద్ర మోడీకి రుణ పడి ఉంటారని, మండలంలోని రామేశ్వర్ పల్లి బిజెపి పార్టీ అధ్యక్షుడు విలాస్ రెడ్డి చెప్పారు. మంగళవారం స్థానిక రేషన్ దుకాణంలో ఉచిత రేషన్ బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సమయం నుండి ప్రతి ఒక్కరికి ఐదు కిలోల చొప్పున రేషన్ బియ్యాన్ని అందించడం గొప్ప విషయమని, ఇప్పటివరకు ఉచితంగా బియ్యాన్ని ఏ ప్రభుత్వం పంపిణీ చేయలేదని,దేశ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రధాని మోడీ ఉచిత రేషన్ బియ్యం పంపిణీ నిరంతరంగా కొనసాగిస్తున్నారని ఆయనకు గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల ఉపాధ్యక్షుడు నాగర్తి నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పొన్నాల రంజిత్ కుమార్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు సందుగారి జైపాల్ రెడ్డి,జిల్లా కిసాన్ మోర్చా కోశాధికారి సందుగారి సుధాకర్ రెడ్డి,కార్యదర్శి బల్ల బాలింగం, మండల ఓబీసీ మోర్చా కార్యదర్శి కుడిక్యాల ఏక్ నాథ్, సీనియర్ నాయకులు తక్కల రాజిరెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.